



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

పేజీలు : 4 వెల రూ.4/-

సంపుటి : 7 సంచిక : 286

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 24 మార్చి 2024


## రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా మూడు పార్టీల పొత్తు

● సీట్లు త్యాగం చేసిన వారిని నేనెప్పుడూ మర్చిపోను ● నిలబెట్టిన ప్రతి అభ్యర్థీ గెలవాలన్నదే ప్రయత్నం ● 160 అసెంబ్లీ, 24 ఎంపీ స్థానాల్లో కూటమిదే గెలుపు ● 160 నియోజకవర్గాల్లో త్వరలో ఎన్నికల ప్రచారం ● ఫేక్ పోస్టులతో జగన్ రెడ్డి నీచ రాజకీయం ● ఏపీని డ్రగ్స్ కు అడ్డాగా మార్చారు ● కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల వర్క్ షాప్ లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యానే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. రాజకీయ ప్రయోజనమో, వ్యక్తిగత ప్రయోజనమో కాకుండా రాష్ట్రాభివృద్ధి కోసమే మూడు పార్టీలు కలిసి వెళ్తున్నాయని పేర్కొన్నారు. కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ లో శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు చంద్రబాబు దిశానిర్ధేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...."పొత్తులో భాగంగా మనమంతా భేషజాలు లేకుండా జట్టుగా ముందుకు నడవాలి. ఈ ఎన్నికల్లో మనం జాగ్రత్తగా వ్యవహరించాలి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రౌడీయిజం, అధికార దుర్వినియోగం ఎక్కువైంది. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటేనే మంచి ఫలితాలు వస్తాయి. పొత్తులోని మూడు పార్టీలలో బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం నష్టపోతుందన్న ఉద్దేశ్యంతో వ్యతిరేక ఓటు చీలకుండా పొత్తు అంశంలో పవన్ కళ్యాణ్ ముందుకొచ్చారు. పవన్ కళ్యాణ్ పద్ధతైన వ్యక్తి. జనసేన కార్యకర్తలు కూడా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిబద్ధతతో పనిచేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేను అభ్యర్థుల ఎంపికలో కీలకపాత్ర పోషిస్తున్నా. టీడీపీకి ఒక విశ్వసనీయత ఉంది. బీజేపీ జాతీయ పార్టీగా ఉంది.

**సీట్లు త్యాగం చేసిన వారిని ఎప్పుడూ మర్చిపోను..** పొత్తులో భాగంగా అందరికీ టికెట్లు ఇవ్వలేకపోయాం. ఈ ఐదేళ్లలో ఎంతో పోరాడి జైళ్లకు కూడా వెళ్లారు. కానీ రాష్ట్రం గెలవాలి...ప్రజలకు న్యాయం జరగాలని అనుకున్నప్పుడు కొన్ని త్యాగాలు తప్పలేదు. విశాఖ సౌత్ నియోజకవర్గం నుండి గండి బాబ్జీ, అనకాపల్లి నుండి పీలా గోవింద్, పిఠాపురం నుండి వర్మ, నిడదవోలు నుండి శేషారావు, ఉంగుటూరు నుండి గన్ని వీరాంజనేయులు, తెనాలి నుండి ఆలపాటి రాజా, తిరుపతి నుండి సుగుణమ్మ పాతపట్నం నుండి రమణ, శ్రీకాకుళం నుండి లక్ష్మీదేవి, మైలవరం నుండి దేవినేని ఉమామహేశ్వరరావు, పెదకూరపాడు నుండి శ్రీధర్...ఇలా దాదాపు 31 మంది ముఖ్యనేతలకు మనం సీట్లు ఇవ్వలేకపోయాం. జనసేనదీ అదే పరిస్థితి. దీనర్థం వారు కష్టపడలేదని కాదు. కష్టపడ్డారు...కానీ రాష్ట్రం కోసం, ప్రజల కోసం త్యాగం చేయాల్సి వచ్చింది. సీట్లు త్యాగం చేసిన వారిని ఎప్పుడూ మర్చిపోను.

**నిలబెట్టిన ప్రతి అభ్యర్థీ గెలవాలి..** ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికను మూడు పార్టీల నేతలం కలిసి చర్చించాం. అభ్యర్థుల ఎంపికలో నిద్రలేని రాత్రులు కూడా గడిపాం. మూడు పార్టీలదీ ఒకటే ఆలోచన...నిలబెట్టిన ప్రతి అభ్యర్థి గెలవాలి. ప్రజలతో ఓటు వేయించుకునే శక్తి, ధీటుగా పోరాడే వ్యక్తులు ఉండాలి. ఎన్డీయేకు లోక్ సత్తా కూడా మనకు మద్దతు తెలిపింది. అన్ని వర్గాలను అధ్యయనం చేసి అభ్యర్థులను ఎంపిక చేశాం. రాజకీయాల్లో కొత్తగా పొలిటికల్ రీ ఇంజనీరింగ్ చేయాల్సి వస్తోంది. ప్రజల ఆమోదం లేకుండా బలహీనమైన అభ్యర్థులు ఉంటే మిగిలిన సీట్లపై ఆ ప్రభావం పడుతుంది. అందుకే సోషల్ రీ ఇంజనీరింగ్ తో వెతికి అభ్యర్థులకు సీట్లిచ్చి గెలిపించుకోబోతున్నాం. జీవితంలో డబ్బు సంపాదిస్తారు..కోరుకున్న రంగాల్లో రాణిస్తారు. రాజకీయాల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేయడంతో పాటు గుర్తింపు కూడా వస్తుందని నేటితరం ఆలోచిస్తోంది. రాజకీయాలను ప్రక్షాళన చేస్తే సమర్థులు రాజకీయాల్లోకి వస్తారు. సమాజాన్ని మార్చే శక్తి పబ్లిక్ పాలసీలకు ఉంటుంది. తెలుగు వారు ప్రపంచమంతా రాణిస్తున్నప్పటికీ మన రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు బాగాలేవు. మన పార్టీలో ఉండే ప్రతి ఒక్కరినీ మళ్లీమళ్లీ అడిగి సమాచారం తీసుకున్నా. రాగద్వేషాలకు అతీతంగా ఎంపిక చేశాను. ప్రజల్లో అభ్యర్థులపై ఏ అభిప్రాయం ఉందో తెలుసుకున్నా. ఇందుకోసం టెక్నాలజీని కూడా వాడాను. నియోజకవర్గ పరిశీలకులు చెప్పింది విన్నాను...క్షేత్ర స్థాయిలో వాస్తవాలను కూడా పరిగణలోకి తీసుకున్నా.

**రాష్ట్ర భవిష్యత్తుకు వేసే పునాదితో 30 ఏళ్లు ఎదురుండదు..** రాష్ట్ర భవిష్యత్ కు ఈ మూడు పార్టీలు వేసే పునాదితో 30 ఏళ్లు ఎదురులేకుండా ఉండాలి. ఎడ్లబండ్ల నుంచి డ్రైవర్ లెస్ కార్ల దాకా వచ్చాం. కరెంటు లేని స్థితి నుంచి సోలార్ ఉత్పత్తి వరకూ వచ్చాం. భావితరాల భవిష్యత్ కు, రాష్ట్ర ప్రగతికి మనం కట్టుబడి పనిచేయాలి. దేశానికి ఎన్డీయే ఉపయోగపడినట్టే రాష్ట్రాన్ని బాగుచేసేందుకు టీడీపీ కంకణం కట్టుకుంది. పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తయారుచేస్తాం. వైసీపీ లాంటి పార్టీని కట్టడి చేయాలంటే డిజిటల్ కరెన్సీ పెట్టాలి. వచ్చే పదేళ్లలో మొత్తం డిజిటల్ కరెన్సీ వస్తుంది. నేను చాలామంది ముఖ్యమంత్రులను చూశాను. జగన్ రెడ్డి లాంటి వ్యక్తి ఉంటాడు...ఇలాంటి రాజకీయాలు చేస్తాడని జీవితంలో ఊహించలేదు. రాజకీయాలను వ్యాపారం చేశాడు. జగన్ కు విలువలు, పద్ధతులు లేవు. ఏమీ లేకుండా అనునిత్యం అబద్ధాలు చెప్తూ బతికేస్తున్నాడు. ఒక ముఖ్యమంత్రిగా ఉండే వ్యక్తి ఇలా అబద్ధాలు చెప్పడం మామూలు విషయం కాదు. తప్పు చేశావ్ అని చెప్తే వారిపైనే పోలీసులను పంపి తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు. కేసులు వాదించేందుకు న్యాయవాదులకు కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు.

**ఫేక్ పోస్టులతో జగన్ నీచ రాజకీయం..** బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి పురందేశ్వరి రాజీనామా చేస్తున్నట్లు తప్పుడు వార్తలు సృష్టించారు. బీజేపీ, టీడీపీ పొత్తు తాత్కాలికం...పోలవరం, అమరావతి పూర్తయ్యాక పొత్తు ఉండదు అని నా పేరుతో తప్పుడు నోట్ వదిలేశారు. పురందేశ్వరి మా కుటుంబసభ్యురాలే కానీ ఆమె 30 ఏళ్లుగా వేరే పార్టీలో ఉన్నారు. ఒకే కుటుంబంలోని వారు వేరే వేరే పార్టీల్లో ఉండటం సహజం. దాన్నీ రాద్ధాంతం చేస్తున్నారు. జనసేనతో సీట్ల పైనా అంతే తప్పుడు సమాచారాన్ని తిప్పారు. పొత్తులో పలానా వారికి అన్యాయం జరిగిందని ఫేక్ పోస్టులు పెట్టారు.

**ఏపీని జగన్ డ్రగ్స్ కు అడ్డాగా మార్చారు..** విశాఖలో ఇటీవల డ్రగ్స్ పట్టుకున్నారు. 25 వేల కేజీల డ్రగ్స్ రాష్ట్రానికి బ్రెజిల్ నుండి వచ్చాయి. ఆఫనిస్తాన్ నుంచి కూడా డ్రగ్స్ వచ్చాయి. ఏపీలో డ్రగ్స్ విపరీతంగా ఉంది. గతంలో మేము పోరాడితే పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. దాడులను నిరసిస్తూ నేను రెండు రోజులు దీక్ష చేశాను..ఫిర్యాదు చేసినా డీజీపీ పట్టించుకోలేదు.నిందితులపై చర్యలు తీసుకోకుండా మనవాళ్లపైనే కేసులు పెట్టారు. ఈ ఐదేళ్లలో గంజాయి, డ్రగ్స్ పై ముఖ్యమంత్రి సమీక్ష కూడా చేయలేదు. ముంద్రా పోర్టులో గతంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి...ఇందులో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రమేయముందని చెప్పినా ఇంతవరకూ ఆ కేసు ఏమైందో తెలీదు. నీకు జవాబుదారీతనం లేదా జగన్ రెడ్డి? నిన్న విశాఖ డ్రగ్స్ పట్టుబట్టిన దాంట్లో వాళ్ల పార్టీ వ్యక్తే ఉన్నాడు...కానీ తిరిగి మనపై రాళ్లు వేస్తున్నారు. బ్రెజిల్ ప్రెసిడెంట్ కు శుభాకాంక్షలు చెబుతూ విజయసాయి ట్వీట్ చేశాడు...బ్రెజిల్ ప్రెసిడెంట్ తో వీరికి సంబంధం ఉంది. వీళ్లు ఇంటర్నేషనల్ మాఫియా. నాకు, పురందేశ్వరికి పూర్ణచంద్రరావు బంధువు అని విజయసాయిరెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడు. ఈ ఐదేళ్లలో డ్రగ్స్ మాఫియాను పెంచి పోషించిన మిమ్మల్ని ఏమనాలి? మీ నాయకులతో చేయించి మాపై నేరం మోపుతారా? ఏపీలో వచ్చే డబ్బు విదేశాలకు హవాలా రూపంలో తరలించేశారు. కూనం వీరభద్రరావు...వైసీపీ నేత పూర్ణచంద్రరావుకి సోదరుడు. వీరంతా బలవంతంగా చేశారా లేదో నాకు తెలీదు. ఢిల్లీ లిక్కర్ స్కాంలోనూ వీరున్నారని వార్తలొస్తున్నాయి.

**ఏపీపీఎస్సీలో అక్రమాలు..** డిప్యూటీ కలెక్టర్ల, డీఎస్పీ పోస్టుల కోసం 2018లో ఏపీపీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చాం. ఈ ప్రభుత్వం వచ్చాక ప్రశ్నాపత్రాలు మాన్యువల్ మూల్యాంకనం చేయకుండా డిజిటల్ మూల్యాంకనం చేశారు. మాన్యువల్ మూల్యాంకనం చేయాలని కోర్టు ఆదేశాలిస్తే...కోర్టుకు కూడా మాన్యువల్ గా చేశామని తప్పుడు అఫడవిట్ ఇచ్చారు. సొంత మనుషులకు పోస్టులు ఇచ్చుకున్నారు. బాధిత అభ్యర్థులు పోరాడితే న్యాయం జరిగింది. కడప అభ్యర్థి మాధవిరెడ్డి గన్నవరం వస్తుంటే ఆమెపై దాడికి దిగారు. గన్నవరంలో పోస్టర్లు తొలగించకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు పోటో తీయగా పేటీఎం బ్యాచ్ వచ్చి నానా యాగీ చేసింది. మీరేం చేస్తారో చేయండి నేను పోరాడతా అని మాధవి పోరాడింది.

## మీ ఆతిథ్యం మరువలేనిది: మోదీ



**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** రెండు రోజుల పర్యటన అనంతరం భూటాన్ నుంచి శనివారం ఇండియాకు బయలుదేరిన ప్రధాని మోదీ భూటాన్ రాజు జిగ్మే ఖేసర్కు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని తిరుగు ప్రయాణమవుతుండగా భూటాన్ రాజు ఆయనను సాగనంపడానికి షెరింగ్ టోబ్ విమానాశ్రయానికి వచ్చారు. భూటాన్ పర్యటన గురించి మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో భూటాన్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. మీ ఆతిథ్యం మరువలేనిదని ట్వీట్ చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ఎన్నో సంవత్సరాల చిరకాల వాంఛ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ ఆర్యవైశ్యులలో కూడా పేద ఆర్యవైశ్యులు ఉంటారని గుర్తించి ఆర్యవైశ్య కార్పొరేషన్ కి కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి హృదయ పూర్వక కృతజ్ఞతలు..తెలిపిన అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త.




## మచిలీపట్నం లో దయా కుంభ్ చిన్న జీయర్ స్వామి రాక



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** మచిలీపట్నం లో జగద్గురు శ్రీ రామానూజా చార్య సంస్థాన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 27 వరకు దయా కుంభ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక బలరామునిపేట శ్రీ యతి రాజ భవనం ఎదురుగా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.25 న ఉదయం గో పూజ, లక్ష్మీ నారాయణ యజ్ఞం సాయంత్రం లక్ష్మీ నారాయణుల ఊరేగింపు జరుగుతుందని తెలిపారు.28 నా జరిగే తెప్పోత్సవానికి చిన్న జీయర్ స్వామి హాజరవుతారని నగర ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే చిన్న జీయర్ స్వామిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే వారు 7780797521 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## విశాఖ డ్రగ్స్ వ్యవహారంపై షర్మిల విమర్శలు

● విశాఖ తీరంలో 25 వేల కిలోల డ్రగ్స్ పట్టివేత ● పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న టీడీపీ, వైసీపీ ● నిఘా వ్యవస్థకు తెలియకుండా డ్రగ్స్ ఎలా వచ్చాయన్న షర్మిల ● సీబీఐ నిగ్గు తేల్చాలని, కేంద్రం సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలని డిమాండ్



**విజయవాడ,కలంకౌంటర్ :** బ్రెజిల్ నుంచి ఓ కంటైనర్ లో విశాఖ పోర్టుకు చేరిన 25 వేల కిలోల డ్రగ్స్ ను అధికారులు పట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ డ్రగ్స్ వెనుక ఉన్నది మీరంటే మీరని టీడీపీ, వైసీపీ ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నాయి. దీనిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. విశాఖలో చిక్కిన డ్రగ్స్ పై పరస్పరం నిందలు వేసుకుంటున్నారని మండిపడ్డారు. నిఘా వ్యవస్థకు తెలియకుండా వేల కోట్ల విలువైన డ్రగ్స్ ఎలా వస్తాయని ప్రశ్నించారు. డ్రగ్స్ మాఫియాతో లింకులు లేకుంటే ఇది సాధ్యమయ్యే పనేనా? అని షర్మిల నిలదీశారు. విశాఖ డ్రగ్స్ ఘటనలో నిజం నిగ్గు తేల్చాలని సీబీఐని కోరుతున్నామని, సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంటే ఒకప్పుడు అన్నం పెట్టే అన్నపూర్ణ అని, కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి డ్రగ్స్ రాజధానిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ ఏది కావాలన్నా ఏపీనే చిరునామాగా మారిందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే ఉంటున్నాయని అన్నారు. డ్రగ్స్ రవాణా, వినియోగంలో ఏపీకి నెంబర్ వన్ ముద్ర వేశారని షర్మిల విచారం వ్యక్తం చేశారు. "మొదటి ఐదేళ్లు టీడీపీ, ఆ తర్వాత ఐదేళ్లు వైసీపీ... ఈ పదేళ్లలో ఏపీని డ్రగ్స్ కు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారు. 25 వేల కిలోల మాదకద్రవ్యాలు బ్రెజిల్ నుంచి విశాఖ తీరం చేరితే... మా తప్పేమీ లేదంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్న టీడీపీ, వైసీపీ, బీజేపీ వారికి సిగ్గుండాలి. కేంద్ర, రాష్ట్ర నిఘా వ్యవస్థల సపోర్ట్ లేకుండా వేల కోట్ల విలువైన డ్రగ్స్ ఎలా తీరానికి చేరతాయి? ఇది ఆసియాలోనే అతి పెద్ద డ్రగ్ డీల్ గా పరిగణిస్తున్నాం" అని షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు.

# విద్యార్థులకు రస్నా పంపిణీ



**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శనివారం రస్నా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో సమితి కన్వీనర్ దామెర ప్రభాకర్ రావు, జూలూరు వెంకటరమణయ్య, సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సి.ఆర్పి.ఎఫ్ బలగాల కవాతు..

**ప్రత్తిపాడు(గుంటూరు జిల్లా),కలంకౌంటర్ :** సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం లోని అన్ని గ్రామాలలో సి.ఆర్పి.ఎఫ్ బలగాల తో కవాతు నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ. సోమేశ్వరరావు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో భాగంగా కోయవారి పాలెం పంచాయతీ నందు ఎలాంటి గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు , ఎన్నికల మోడల్ కోడ్ అతిక్రమణ జరగకుండా ప్రజలు శాంతియుత వాతావరణం లో ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించు కోవాలనే ఉద్దేశంతో ఎస్ఐ నేతృత్వంలో సి.ఆర్పి.ఎఫ్ బలగాల కవాతు జరిపారు. మండలంలోని గ్రామాల ను సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలుగా విభజించి అత్యంత సమస్యాత్మక గ్రామాలపై ఎక్కువ దృష్టి పెట్టి ఎన్నికలు ప్రశాంతం గా జరిగేలా చూడటానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు. మండలం లోని అన్ని గ్రామాలలో సి.ఆర్పి.ఎఫ్ బలగాల కవాతు నిర్వహిస్తామని తెలిపారు.

# ప్రజా దీవెన" కార్యక్రమంలో ఉప్పాల రాము





**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామం ఎన్నికల ప్రచారంలో భాగంగా "ప్రజా దీవెన" కార్యక్రమంలో పాల్గొని గడప గడపను సందర్శిస్తున్న పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము. ఈ కార్యక్రమంలో రాము ఎన్నికల కరపత్రం పంపిణీ చేస్తూ మాట్లాడుతూ ఒక్కసారి ఆలోచించి ఓటు వేయండి.. మీకోసం ఒక అన్నలా, తమ్ముడిలా పనిచేస్తా.సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చేశాం. మీ సమస్య.. నా సమస్యగా భావించి వాటిని తీర్చే బాధ్యత నాది అని తెలియజేస్తున్నాను. మీకోసం ఒక అన్నలా, తమ్ముడిలా పనిచేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు.



# పోలవరం జనసేన అభ్యర్థిగా బాలరాజుకు టికెట్ కేటాయించిన పవన్ కళ్యాణ్

-పోలవరం ,కలంకౌంటర్ :

# ఓటర్లలో చైతన్యం కోసమే స్వీప్

● జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్





**ఏలూరు,కలంకౌంటర్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. శనివారం ఏలూరు కొత్త బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఓటర్లకు నమూనా ఈవిఎంలపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరు ఓటు హక్కు వినియోగించుకునే దిశగా జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్వీప్ (సిస్టమటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈవిఎంలపై అవగాహన కలిగించేందుకు జనసామర్థ్యం కలిగిన బస్టాండ్ వంటి ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన ఓటర్లందరూ తమ ఓటుహక్కు వినియోగించుకునేలా వివిధ రూపాల్లోఅవగాహన పరచడం జరుగుతుందన్నారు. ఓటర్లలో చైతన్యం పెంచేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలు మేరకు స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామని అందులో బాగంగా ఇప్పటి వరకు 1700 పైగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వాల నుంచి వివిధ సేవలు హక్కుగా ఎలా కోరుకుంటామో అదే మాదిరిగా ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తెరగాలన్నారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైన నేపద్యంలో ఎన్నికల నిర్వహణ పనుల్లో జిల్లా యంత్రాంగం నిమగ్నమైయుందన్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు ఏర్పాటుకు కనీసం 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలన్నారు. వీటిని పొందేందుకు సువిదా యాప్ ద్వారా ధరఖాస్తు చేసుకుంటే వాటిని అధికారులు పరిశీలించి అనుమతులు జారీచేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఇప్పటికే హోర్డింగ్ లు బ్యానర్లు, తదితరాలు తొలగించడం జరిగిందని ఇంకా ఏమైనా ఎక్కడైనా ఉంటే తెలియజేస్తే ఫ్లైయింగ్ స్వాడ్ల ద్వారా వాటిని పరిశీలించి తొలగించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా 24 ఫ్లైయింగ్ స్వాడ్లను స్వాడ్లతో పాటు ఎస్ఎస్ టి , విఎస్ టి బృందాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఏమైనా పిర్యాదులు వుంటే సి విజిల్ యాప్ ద్వారా పిర్యాదు చేసే అవకాశం కల్పించబడిందన్నారు. సి విజిల్ ద్వారా అందే పిర్యాదులను 100 నిమిషాల లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా వాట్సాప్ మెసేజ్, ఫొటోలు ద్వారా ఎన్నికలకు సంబంధించిన నిజమైన, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు 9491041435 వాట్సాప్ నెంబరుకు కూడా పంపవచ్చన్నారు. జిల్లాలో సజావుగా ప్రశాంతవాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లి అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు చురుకైన పాత్ర వహిస్తున్న డిపివో శ్రీనివాస విశ్వనాథ్ ను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఓటర్లను చైతన్య పరిచేందుకు కళారూపం ప్రదర్శించిన కీర్తన కల్చరల్ సొసైటీ కథ దళం కళాకారులు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా పంచాయితీ అధికారి టి. శ్రీనివాస విశ్వనాథ్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజా వలి,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. ముక్కంటి, జిల్లా ప్రజా రవాణా అధికారి వరప్రసాద్, ఏలూరు తహశీల్దారు ముఖర్జీ, మున్సిపల్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఆర్ టిసి పిఆర్ఓ నరశింహరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన నున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు



**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మూడు రోజులపాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు సంప్రదాయబద్ధంగా శనివారం ప్రారంభమయ్యాయి. 121 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు నున్న, పాతపాడు, కేవీ కండ్రిక, విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల నుంచి, చుట్టుపక్కల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. 'గోపూజ', 'గణపతి పూజ', 'పుణ్యాహవచనం', 'పంచగవ్య ప్రార్థన', 'రక్షా బంధన', 'అఖండ స్థాపన', తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సూళ్లూరుపేటలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి పీఠాధిపతి మునీంద్ర మహరాజ్, జ్యోతిష్య పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, జ్యోతిష్య పండితుడు డాక్టర్ మామిళ్లపల్లి ఫణి కుమార్ ఆధ్వర్యంలో రుత్వికుల బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం రుత్వికులచే నిత్యార్చన, యాగశాల ప్రవేశం, వాస్తు పూజ, వాస్తు హోమం, అంకురార్పణ, ధ్వజారోహణం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు ధ్వజారోహణంలో పాల్గొనేందుకు పోటీ పడ్డారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలిరోజు ప్రారంభ పూజల్లో పలువురు దంపతులు పాల్గొన్నారు. యాగశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'అష్ట మంగళాలు' భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రెండో రోజైన ఆదివారం 'దివ్య కల్యాణ మహోత్సవం' నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకుడు డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ అరుణ, ఆలయ అధికారి బివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి టిడిపి పథకాలు





**గన్నవరం,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడతాయని గన్నవరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు గ్రామంలో శనివారం సాయంత్రం ఆమె ఇంటింటికి తిరుగుతూ బాబు షిరిడి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మహాశక్తి ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఎవరు ఉన్నట్లు తెలిపారు ఇంటర్మీడియట్ పాస్ అయిన బాలికలకు కలలకు రెక్కల పథకం ద్వారా ఉన్నత చదువులకు ప్రభుత్వం హామీ తో బ్యాంకు రుణాలను ఇవ్వనున్నట్లు చెప్పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె తేల్చి చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం జనసేన బిజెపి బలపరిచిన టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోనేరు వెంకట నారాయణ ( పెద్ద బాబు) , కోనేరు సందీప్, వెంకట క్రిష్ణ, గోగం బాల కోటేశ్వరావు, పొదిలి లలిత, అనుమోలు విజయ, బొకినాలా రాజేంద్ర ప్రసాద్, వరికూటి కోటేశ్వరరావు, ముప్పా విజయ లక్ష్మి, జనసేన మండల అధ్యక్షుడు పొదిలి దుర్గారావు, బీజేపీ అధ్యక్షులు కురుమద్దలీ ఫణి కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పట్టణంలో ఇంటూరి సౌజన్య ప్రచారం

● చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణం లో శంఖారావం కార్యక్రమం నిర్వహించిన కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో... చంద్రబాబు మినీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగానే సూపర్ 6 పథకాలను అమలు చేస్తారని, జగన్ చేతిలో అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడతారని సౌజన్య వివరించారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావు గారిని గెలిపించాలని సౌజన్య గారు అభ్యర్థించగా, ఈసారి తప్పకుండా మద్దతిస్తామని వార్డు ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమమ్మ, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మిరాజ్యం, కల్లూరి శైలజ, శ్రీలక్ష్మి, ద్రాక్షాయని, రత్తమ్మ, పార్వతి, ఎస్తేరమ్మ, రసూల్ బి, మాధవి, మమత, మయూరి తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యం చాటిన పల్లోటి స్కూలు యాజమాన్యం




**పెడన( కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** నిరంతర సేవా కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం లెప్రా సొసైటీ (కుష్టు వ్యాధి) వారికి పల్లోటి స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి అక్షరాల ఒక లక్ష (100,000/-) రూపాయల చేయుత అందించి తమ వంతు ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో స్కూలు ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్ ఫాదర్ జోజి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# 24 నుంచి ఐపీఎల్ టికెట్ల విక్రయాలు

● వైజాగ్ కేంద్రంగా ఈ నెల 31, ఏప్రిల్ 3న ఐపీఎల్ మ్యాచ్

● ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం వెల్లడి




**విశాఖపట్నం, కలంకౌంటర్ :** వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ -వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లకు సంబంధించి ఈ నెల 24 నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు విక్రయించనున్నట్లు ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఏప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్ - కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్ కోసం 24వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి, ఈ నెల 31న ఢిల్లీ క్యాపిటల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌కు 27వ తేదీ నుంచి పేటీఎం, పేటీఎం ఇన్‌సైడర్, ఢిల్లీ క్యాపిటల్స్ వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో టికెట్లను కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్లను పీఎం పాలెంలో ఉన్న స్టేడియం 'బి' గ్రౌండ్, నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెడెమ్షన్ కౌంటర్లలో ఏప్రిల్ 3వ తేదీ మ్యాచ్‌కు 26 తేదీ నుంచి, ఈ నెల 31వ తేదీ మ్యాచ్ కోసం 27వ తేదీ ఉదయం 11 గంటల నుంచి రెడీమ్ చేసుకోవచ్చు. టికెట్ల ధరలు ఇలా.. రూ. 7,500, రూ. 5,000, రూ. 3,500, రూ. 3,000, రూ. 2,500, రూ. 2,000, రూ. 1,500, రూ. 1,000 విలువ చేసే టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి.

# పోలీసుల సాధారణ ఎన్నికల తనిఖీలను వక్రీకరించి ఫేక్ పోస్టులు - నారా లోకేష్,



**విజయవాడ, కలంకౌంటర్ :** తిట్టే నోరు, తిరిగే కాలు, చేసే చెయ్యి ఆగదంటారు.. ఫేక్, మార్ఫింగ్ చేయడానికి అలవాటు పడిన వైసిపి కిరాయి మూకలు.. పోలీసుల సాధారణ ఎన్నికల తనిఖీలను వక్రీకరించి ఫేక్ పోస్టులు వేశారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా నా కాన్వాయ్ తనిఖీ చేసి వెళ్లిపోయారు. నోట్ల కట్టలు దొరికాయని తప్పుడు ప్రచారం చేస్తూ, ఫేక్ పోస్టులు వేస్తున్న వారిపై ఎన్నికల సంఘం, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.



24 సీట్లు ఇస్తే గాయత్రీ మంత్రం అన్నారు... ఇప్పుడు 21 సీట్లకు ఏం చెప్పాలో త్రివిక్రమ్ రాసివ్వలేదేమో!: పవన్ పై రోజా సెటైర్లు బీజేపీతో పొత్తు కుదరకముందు జనసేనకు 24 సీట్లు ఇచ్చిన టీడీపీ పొత్తు కుదిరాక 21 అసెంబ్లీ స్థానాలకు కుదింపు ఆ 21 మందిలో కూడా 10 మంది టీడీపీ వాళ్లే ఉంటారన్న మంత్రి రోజా

-విజయవాడ, కలంకౌంటర్ :

# విశ్రాంత ఉద్యోగులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



**మచిలీపట్నం టౌన్,కలంకౌంటర్ :** విశ్రాంత ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక సంఘ భవనంలో శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు అందించాలని, కమ్యూటేషన్ కాలాన్ని 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని, వైద్య ఖర్చుల పరిమితిని రెండు లక్షల నుండి అయిదు లక్షలకు పెంచాలని తీర్మానాలు చేశారు. సంఘంలో ఎక్కువమంది సభ్యులను చేర్చిన మొవ్వ మండల యూనిట్ అధ్యక్షుడు వివి కృష్ణారావు, కార్యదర్శి పరాంకుశం సీతారామాచార్యులు, కోశాధికారి వివి రఘురామ శర్మ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేబ్రోలు ఆశీర్వాదం, జిల్లా కోశాధికారి ఏ శంకరరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే ఆదినారాయణ రావు, సిహెచ్ గంగాజలరావు, వివిధ మండల యూనిట్ల బాధ్యులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కు నివాళి



**గానుగపాడు(తిరువూరు రూరల్),కలంకౌంటర్ :** దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,గానుగపాడులో ఆయన చిత్ర పటానికి ఉపాధ్యాయులు పూలువేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర సమరయోధుడిగా దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు.పాఠశాల హెచ్ ఎమ్ జి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది రాజేంద్ర ప్రసాద్, రాం ప్రదీప్,సుదర్శన్,సాంబశివరావు,రాము,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తల్లి తన బిడ్డలకు పోషక విలువలతో కూడిన ఆహారంఅందించాలి - సిడిపిఓ శర్మిష్ట

● పోషణాహార పక్షోత్సవాల కార్యక్రమంలో



**కందుకూరు,కలంకౌంటర్ :**మున్సిపాలిటీ పరిధిలోని 29 వ వార్డు దూబగుంట 1 అంగన్ వాడీ కేంద్రంలో బి సెక్టారు వారు నిర్వహించిన "పోషణ హార పక్షోత్సవాలు"ముగింపు దశ సందర్భంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపీఓ శర్మిష్ట ప్రకాశం, హాజరైనారు,సీడీపీఓ మాట్లాడుతూ, అంగన్ వాడి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించినారు.... సుపోశిత భారతదేశం దిశగా మేము మా పరిధిలోని గర్భవతులు బాలింతలకు కిశోర బాలికలకు , పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలియజేస్తాము, ప్రతి తల్లి తన బిడ్డలకు పోషక విలువలతో కూడిన ఆహారం పెట్టే విధంగా తల్లులకు అవగాహన కల్పించి, పౌష్టికాహారం పిల్లల మేధో శక్తి మరియు చురుకుదనం మీద ఎంత ప్రభావం చూపిస్తుందో తెలియజేస్తాం,గ్రామంలో అన్ని శాఖల ఉద్యోగులతో కలిసి సమన్వయంతో పని చేస్తూ గ్రామంలోని పిల్లలందరికీ, ఆట,పాటలతో కూడిన విద్య మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందింపజేసి మా గ్రామాన్ని సుపోషిత గ్రామముగా మార్చటానికి మా వంతుగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించినారు. కార్యక్రమానికి సూపర్ వైజర్ లక్ష్మీ దేవమ్మ, అంగన్ వాడి కార్యకర్తలు.. నల్లపు మాధవి,%ఖా%రహం తున్నీస, ఎన్ సుభాషిని,బి . పద్మ, బి . ఈశ్వరమ్మ,కే అరుణ,ఎం . అంజలి, ఎం అరుణ, సిహెచ్ ఉషారాణి,జి చెంచురత్నం ,పి పద్మ,వై. రాజేశ్వరి,పి ఝాన్సీ రాణి,ఎం బేబీ ఝాన్సీ, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.



తిరువూరు నియోజకవర్గం లో సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీ రావు, సీపీ క్రాంతి రాణా టాటా. రాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్టులు తనిఖీ చేసిన ఎస్పీ, కలెక్టర్.

–తిరువూరు,కలంకౌంటర్ :

# వాసవి సత్రంలో సహస్ర చండీయాగంలో పాల్గొన్న దేవకి దంపతులు

● లోక కళ్యాణార్థం సహస్ర చండీయాగం దేవకి







**శ్రీశైలం,కలంకౌంటర్ :** శ్రీశైలం వాసవి విహార్ నందు వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీ కోటి లలితా నామ జప యజ్ఞ పూర్వక ఏకాదశ కుండాత్మక అష్ట సహస్ర చండీయాగం నాలుగు రోజులపాటు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సహస్ర చండీయాగం శ్రీరామాయణ నవాహ్నిక జ్ఞానయజ్ఞ ట్రస్ట్ తెనాలి నిర్వహణలో ఆంజనేయ చయనులు ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతినిర్వహించారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లోకకళ్యాణార్థం వాసవి సత్ర సముదాయాల ఆధ్వర్యంలో అష్టమ సహస్ర చండీయాగం నిర్వహించామని తెలిపారు. 108 మంది దంపతులకు దాంపత్య పూజ నిర్వహించామని అన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలని దేవకి ఆకాంక్షించారు. అనంతరం దేవకి దంపతులను ఘనంగా ఆశీం–ప్వదించారు. తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.


# వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రాజీనామా

● నేడు వేమిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గం లో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు సూరం చిరంజీవి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం తమ పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు ఒక పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అందరం వైస్సార్సీపీ పెట్టినప్పటి నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేసి,పార్టీనీ బలపరచినాము–ుఅని, గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పనిచేశాము అని,ప్రతి ఎన్నికలో అత్యధిక మెజారిటీ పార్టీకి కట్టబెట్టి, పార్టీకి ఏంతో సేవ చేశామని అని,కానీ ఎమ్మెల్యే తమకు ఎంతో అన్యాయం చేశాడు అని,తాము ఎన్నోసార్లు ఈ విషయాలు అధిష్టాన దృష్టికి తీసుకెళ్లడం చేసాము, కానీ వాళ్ళు పట్టించుకున్న పాపాన పోలేదు అని, అలా అలా 5 ఏళ్లు గడిచిపోయాయి అని, ఇప్పుడు ఎమ్మెల్యే కి కాకుండావేరే వ్యక్తికి టికెట్ ప్రకటించినా, ప్రకటించి పాతిక రోజులు అవుతున్నా క్యాండిడేట్ సీనియర్ నాయకుల%శీ% అయిన తమ వర్గాన్ని ఇంత వరకూ కలవలేదని, కనీసం ఫోన్లోకూడా సంప్రదించ లేదుఅని అన్నారు. నేను మహీధర రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన చెప్పినట్లే నడుచుకొంటూ ముందుకు సాగుతా అని రోజూ పదే పది చెబుతూ, ఎమ్మెల్యే నీ కలుస్తూ తమను పట్టించుకోలేదు అని, విజయ సాయి రెడ్డి కూడా తమ వర్గాన్ని దూరం పెట్టాడు అని , కనుక గత 15 ఏళ్లుగా దెబ్బతిన్న తాము మళ్ళీ ఇలాంటి వ్యక్తులకు సపోర్ట్ చేస్తే మాకు గ్యారెంటీ ఎవరని, మహిదర్ రెడ్డి, బుర్రా ల గత చరిత్ర తెలిసి మళ్ళీ సపోర్ట్ చెయ్యలేము అని, కనుక వైఎస్ఆర్సీపీ అసమ్మతి వర్గం నాయకులం అందరము కలసి ఒక నిర్ణయం తీసుకొని పార్టీకి రాజీనామాలుచేయడం జరిగింది అనిపేర్కొన్నారు. నేడు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. తాము పదివేల ఓట్లను ప్రభావితం చేస్తామని తెలిపారు. రాజీనామాలు చేసిన వారిలో, సుంకర చేంచురామిరెడ్డి ఎక్స్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు కరేడు, సూరం చిరంజీవి రెడ్డి , పులిచర్ల వెంకటసుబ్బారెడ్డి , అడపా వెంకట్రావు ఎక్స్ సొసైటీ అధ్యక్షుడు. లింగాసముద్రం మండలం, తానికొండ రాజా కందుకూరు, తోకల సుబ్బారావు మోపాడు, వెంకటేశ్వర్లు మోపాడు, కూనం శ్రీనివాసుల రెడ్డి భీమవరం, బడ్డిపూడి గ్రామానికి చెందిన కూనం బ్రహ్మారెడ్డి , కూనం పెద్ద రాఘవరెడ్డి ,చేజర్ల సందీప్ రెడ్డి, కూనం తిరుపతి రెడ్డి, తాటి తోటి సుధాకర్,బల్లికూర కోటేశ్వర రావు, మెండా సింగయ్య, జడా మధు , అద్దంకి మనోహర్, తాటిపర్తి ప్రసాద్,తాటి పర్తి వజ్రయ్య, గుడ్లూరు కు చెందిన కే . పుల్లా రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డీ, కొర్నపాటి శ్రీనివాసుల రెడ్డి గుల్లపాలెం,జేమ్స్ గుల్లపాలేం,బాలయ్య గుళ్లపాలెం, అరవింద్ శాఖవరం, రఘు ఓగూరు, షేక్ బాబు ఎక్స్ మండల కోప్షన్ మెంబర్,,ఉలవపాడు , చింతం తిరుపతి రెడ్డి ఉలవపాడు,బొడ్డు ప్రసాద్ ఉలవపాడు,షేక్ రఫీ ఉలవపాడు,పులిమి గోపాలరెడ్డి ఉలవపాడు ఎక్స్ కోఅప్షన్ సభ్యులు,షేక్. బాబు, స్టీరింగ్ కమిటీ సభ్యులు, పి . బాలకోటయ్య మాజీ ఎంపీపీ లింగసముద్రం , మాచవరం కి చెందిన సూరం శివకోటి రెడ్డి ,మనుబోతు వెంకట సుబ్బారెడ్డి ,చొప్పర మాధవ,బక్కమంతుల వీర రాఘవయ్య,కొత్తపల్లి రమణా రెడ్డి,యలమలమంద సుబ్బారావు, జీ సూరము కోదండ రెడ్డి, సుబ్బా రెడ్డి, మదన గోపలపురానికి చెందిన ఐపిరెడ్డి, పులిచర్ల పిచ్చిరెడ్డి ,రవి, కొండయ్య,కిరణ్ , డి .నర్సారెడ్డి జి మేకపాడు, తదితరులు ఉన్నారు.

# శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆదాయం రూ 6,83,444/-లు



కందుకూరు, కలంకౌంటర్, నియోజకవర్గంలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఆలయం వలేటివారిపాలెం మండలం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆదాయం రూ 6,83,444/–లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి అభిషేకం, అష్టోత్తరం నిర్వహించిస్వామివారిని కన్నుల పండుగ అలంకరించారు.శ్రీ లక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. భక్తులు స్వామివారికి పొంగళ్ళు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కేబి శ్రీనివాసరావు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అన్న ప్రసాదం వద్దనే ఆయన ఉండి భక్తులకు అన్న ప్రసాదం అందుతున్న తీరును గమనించారు. వలేటివారిపాలెం ఎస్సై మహేంద్ర నాయక్ ఆధ్వర్యంలోభద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఉప్పు చెరువు ప్రాంతంలో బుర్రా దంపతుల ప్రచారం



**కందుకూరు,కలంకౌంటర్ :** స్థానిక ఉప్పు చెరువు ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, సతీమణి బుర్రా లక్ష్మీ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా విజయసాయిరెడ్డి పోటీ చేస్తున్నారు వారిని కూడా కందుకూరు నియోజకవర్గం ఆశీస్సులు అందించి మంచి మెజారిటీ చేకూర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ జిల్లా నాయకులు డిసిహెచ్ మాలకొండయ్య రేణమాల అయ్యన్న యరమాల నాగభూషణం సచివాలయం కన్వీనర్లు పెయ్యల వెంకట రమణయ్య, పి.పరిశుద్ధరావు , తలారి ప్రసన్న కుమారి, చీమకుర్తి కృష్ణారెడ్డి, రావినూతల రాజు, నగళ్ళ నారయ్య షేక్ మస్తాన్ వలీ, డబ్బుగొట్టు మల్లిఖార్జున, షేక్ బికారి, యేండ్ల మాధవ రెడ్డి, శ్రీరామ కుమారస్వామి, సంఘా నరశింహం,జి మాధవ రెడ్డి, కామాక్షి, సంధ్యారాణి, ఈశ్వరమ్మ, నాగూర్, శివకృష్ణ, రేఖ,లక్ష్మి కాంతం ,సరళ తదితరులు పాల్గొన్నారు

# బిడ్డల భవిష్యత్తు తెదేపా తోనే : ఎమ్మెల్యే స్వామి



**పొన్నలూరు,కలంకౌంటర్ :** రాబోయే తరాల బిడ్డల భవిష్యత్తు ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని బోగనంపాడు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు పొన్నగంటి రమణయ్య, మాజీ సర్పంచ్ భర్త ముళ్ళమూరి వెంకట్రావు శుక్రవారం ఎమ్మెల్యే స్వామి, దామచర్ల పూర్ణచంద్రరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం నేటి వైసిపి ప్రభుత్వం లో జరగటంలేదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్ళయన్నారు. రైతులకు ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని 2024 లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తానికొండ మహేంద్ర, స్థానిక నాయకులు డబ్బుకొట్టు వెంకటేశ్వర్లు, పొన్నగంటి సుబ్బారావు, తోపాటు యువ నాయకులు ముళ్ళమురి నితీష్ చౌదరి పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్యం దుకాణాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ విద్యాధరి



**కందుకూరు,కలంకౌంటర్ :** రాబోవు ఎన్నికల దృష్ట్యా సబ్ కలెక్టర్ విద్యాధరి శనివారం అకస్మాత్తుగా మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. మద్యం దుకాణాలను ఆమె పరిశీలించారు. గత మూడు నెలల అమ్మకాలను రిపోర్టును అడిగి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం షాపులో తప్పనిసరిగా ఫైర్ నిబంధనలు పాటించాలని అన్నారు. షాపు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలనిఆమె ఆదేశించారు.మరొకసారి వచ్చినప్పుడు ఇలా ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలు శాఖాహారం తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు - ఉన్నం భాస్కర్



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్లి నందు శనివారం 'వెజిటబుల్ హత్ దే'కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ పిల్లలు తాజా కూరగాయలు,ఆకుకూరలు,శాఖాహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్య వంతులుగా ఉంటారని,విద్యార్థుల ఎదుగుదలకు కావలసిన ప్రోటీన్స్ విటమిన్స్ లభిస్తాయని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు గారు మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థులు కూరగాయలు, ఆకుకూరల కంటే కేక్, పిజ్జా,న్యూడిల్స్, చాక్లెట్స్,వంటి జంక్ ఫుడ్ పై ఆసక్తి కనబరుస్తున్నారని వాటికి దూరం చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మీద ఉందని ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు విజ్ఞానంతో పాటు సృజనాత్మకత పెంపొందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజ్ డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ.కొండూరు సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చల్లా కృష్ణ




**తిరువూరు,కలంకౌంటర్ :** గతంలో ఏలూరు జిల్లా పెదపాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు సాధారణ బదిలీల్లో భాగంగా ఏ కొండూరు పోలీస్ స్టేషన్ కి బదిలీపై వచ్చారు.

# ప్రచారంలో పేర్ని కిట్టు







మచిలీపట్నం,కలంకౌంటర : మచిలీపట్నం పేర్ని కృష్ణమూర్తి (కిట్టు ) ఆధ్వర్యంలో మండలం, చిన్నాపురంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొనసాగుతున్న గడప గడపకు ప్రచారం.

# చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా

● ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు ● ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు





**విజయవాడ,కలంకౌంటర్ :** సాధారణ ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంటుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు స్పష్టం చేశారు. కలెక్టర్ డిల్లీరావు, కమిషనర్ ఆఫ్ పోలీస్ కాంతిరాణా టాటా శనివారం వివిధ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద వాహనాల తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. ఇబ్రహీంపట్నం అటవీ చెక్‌పోస్టుతో పాటు తిరువూరు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు తదితరాలను తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల వద్ద కార్యకలాపాలను పరిశీలించి.. పటిష్ట నిఘాకు అనుసరించాల్సిన వ్యూహాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. తిరువూరు, మైలవరం పరిధిలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు వివిధ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 21 చెక్‌పోస్టుల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. లోపాలు ఏవైనా ఉంటే వెంటనే చక్కదిద్దుతున్నట్లు వెల్లడించారు. అధిక మొత్తంలో నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన వస్తువుల అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఉంటుందని.. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. పోలీస్, ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) సిబ్బందితో పాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని కూడా మోహరించినట్లు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుచేయడం జరుగుతోందని.. జిల్లాలో 42 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదని.. తప్పనిసరైతే అందుకు సంబంధించి సరైన ఆధారాలు ఉండాలని.. లేకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగదు సీజర్స్‌ను పరిశీలనకు జిల్లాస్థాయి కమిటీ పనిచేస్తోందని.. రూ. 10 లక్షలకు మించితే ఐటీకి సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ. కోటి వరకు నగదును, రెండున్నర కిలోల వరకు బంగారాన్ని సీజ్ చేయడం జరిగిందని.. రాష్ట్రంలోనే అత్యధిక సీజర్స్ జిల్లాలో జరిగినట్లు వివరించారు.

**ఫిర్యాదులపై సత్వర విచారణ, పరిష్కారం..** సీ విజిల్‌తో పాటు, 1950 ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ), జిల్లాస్థాయి కాల్‌సెంటర్ తదితరాలకు వస్తున్న ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలు సత్వరం స్పందించి.. నాణ్యతతో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. పరిష్కారానికి సంబంధించిన వివరాలను ఫిర్యాదుదారునికి తెలియజేస్తున్నట్లు వివరించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వస్తున్న ప్రతికూల వార్తల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నట్లు వివరించారు. సీజర్స్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ, నివేదికల నిర్వహణ వ్యవస్థ (ఆర్ఎంఎస్) కూడా పకడ్బందీగా పనిచేస్తున్నట్లు తెలిపారు. వాలంటీర్లు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు రాజకీయ సభలు, ర్యాలీలు తదితరాల్లో పాల్గొనకూడదని.. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపర చర్యలు ఉంటాయని కలెక్టర్ డిల్లీరావు స్పష్టం చేశారు. కలెక్టర్ డిల్లీరావు వెంట తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, ఏసీపీ మురళీ మోహన్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక ఈడేపల్లి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 70 మందికి అలోపతి వైద్య పరీక్షలు, 14 మందికి హోమియో వైద్య పరీక్షలు, 26 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. వారికి తగు సూచనలు 15 రోజులకు మందులు అందించారు. డా.సి సాయి ప్రసాద్, డా. కే శివ ప్రసాద్, డా.ఏ ఆదిత్య మూర్తి, హోమియో వైద్యులు డా. రమణ సుధాకర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు 18 మంది, ఇద్దరు పేరా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. బాలాజీ విద్యాలయంలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు మ్యాంగో జ్యూస్ పంపిణీ చేశారు.

# స్వీడిష్ బైక్ మేకర్ హుస్క్వర్నా విట్పిలెన్ 250 విడుదల



**విజయవాడ,కలంకౌంటర్ :** స్వీడిష్ బైక్ మేకర్ హస్క్వర్నా విట్పిలెన్ 250ని రూ. 2.19 లక్షల ఎక్స్-షోరూమ్ తో భారతదేశంలో ఆవిష్కరించిన రోజునే విడుదల చేసింది. 2024లో డిజైన్ , బైక్ యొక్క అంతర్గత మార్పులతో బైక్ దాని రెండవ తరంలోకి ప్రవేశించింది. విట్పిలెన్ 250 ఒక రోడ్స్టర్ మరియు 13.5-లీటర్ కెపాసిటీతో వైట్ ఫ్యూయల్ ట్యాంక్ యొక్క డ్యూయల్ టోన్ కలర్ స్కీమ్ , 820 ఎం ఎం వద్ద అవుట్గోయింగ్ మోడల్ కంటే 22 ఎం ఎం తక్కువ సీట్ ఎత్తును కలిగి ఉన్న బ్లాక్ సింగిల్ పీస్ సీటుతో ఖచ్చితంగా కనిపిస్తుంది. బైక్కు ఎల్ఈడీ లైటింగ్ కూడా ఉంది. ఇది ఇప్పుడు 17-అంగుళాల సిక్స్-స్పోక్డ్ వీల్స్ను ఎం ఆర్ ఎఫ్ టైర్లను కలిగి ఉంది, ఇది గతంలో ఉపయోగించిన ఐదు-స్పోక్ల వాటికి బదులుగా, లాస్ట్ జెన్లో సైడ్-మౌంటెడ్ యూనిట్ కి బదులుగా అండర్బెల్లీ ఎగ్జాస్ట్ కూడా పోయింది, అయితే ఇప్పటికీ 177ఎం ఎంవద్ద ఎక్కువ గ్రౌండ్ క్లియరెన్స్ ఉంది. 152 మిమీకి వ్యతిరేకంగా. విట్పిలెన్ యు ఎస్ బి టైప్-సి ఛార్జింగ్ పోర్ట్ మరియు ట్రాక్షన్ కంట్రోల్, రైడ్-బై-వైర్, క్విక్షిఫ్టర్ మరియు సూపర్మోటో %మోడ్% వంటి 5-అంగుళాల ఎల్ సి డీ డిస్ప్లే వంటి లక్షణాలను పొందుతుంది. విట్పిలెన్ 250 250 సీసీ లిక్విడ్-కూల్డ్ సింగిల్-సిలిండర్ ఇంజన్తో 31పీ ఎస్ ఏ 9,500 ఆర్ పీ ఎం మరియు 25 ఎన్ ఎం ఏ 7,500 ఆర్ పీ ఎం శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఇంజిన్ కే టీ ఎం 250 డ్యూక్ ఆధారంగా కొత్త ఛాసిస్లో ఉంచబడింది. బైక్ ముందు భాగంలో అపెక్స్ ఎస్ డి ఫోర్క్ను మరియు వెనుక భాగంలో ప్రీలోడ్ అడ్జస్టబిలిటీతో ఆఫ్-సెంటర్ మౌంటెడ్ , అపెక్స్ మోనోషాక్ పొందుతుంది. బైక్లో బైబ్రే బ్రేక్ లు ముందు 320ఎమ్ఎమ్ డిస్క్ , వెనుక 240ఎమ్ఎమ్ డిస్క్ ఉన్నాయి. మొత్తం మీద, బైక్ ఇప్పటికీ మునుపటి మోడల్ కంటే 0.8 కిలోల బరువు తక్కువగా ఉంది.

# అస్వస్థతకు గురైన ఏపీ గవర్నర్ నజీర్...

● గవర్నర్ నజీర్ కు ఒక్కసారిగా అస్వస్థత ● మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స ● నిలకడగా గవర్నర్ ఆరోగ్యం



**విజయవాడ,కలంకౌంటర్ :** ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. దాంతో ఆయనను భద్రతా సిబ్బంది వెంటనే విజయవాడ మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు గవర్నర్ కు చికిత్స అందిస్తున్నారు. గవర్నర్ అనారోగ్యానికి కారణాలు ఏంటన్నది తెలియరాలేదు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



ప్రసిద్ధ పుణ్య క్షేత్రం గంపలగూడెం మండలం నెమలి శ్రీ వేణు గోపాల స్వామి వార్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం నందు పూజ్యశ్రీ బాల బ్రహ్మ నంద సరస్వతి వారిచే శ్రీకృష్ణ లీల విలాసం ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ కావూరి శశిరేఖ, ఆలయ సహాయ కమిషనర్ నూతక్కి సాంబశివరావు, దేవస్థానం వేద పండితులు,భక్తజనులు పాల్గొన్నారు.
-గంపలగూడెం,కలంకౌంటర్ :

APUWJ
సెమినార్
అంశం : "సార్వత్రిక ఎన్నికలు... మీడియా పాత్ర"
తేది. 24-03-2024
సమయం : ఉదయం 10.30 గంటలు
వేదిక : శ్రీ రామ ఫంక్షన్‌హాల్, విజయవాడ
- : ముఖ్య అతిథి : -
గౌ॥ శ్రీ కె.శ్రీనివాస్‌రెడ్డి
IJU అధ్యక్షులు
తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్
- : ముఖ్య వక్తలు : -
గౌ॥ శ్రీ వి.లక్ష్మణ్‌రెడ్డి
సిటిజన్ ఫర్ డెమోక్రసి సంయుక్త కార్యదర్శి
గౌ॥ డా॥ M.C.దాస్
ప్రొఫెసర్
- : వక్తలు : -
గౌ॥ శ్రీ ఐ.వి.సుబ్బారావు
అధ్యక్షులు, APUWJ
గౌ॥ శ్రీ చందు జనార్ధన్
ప్రధాన కార్యదర్శి, APUWJ
గౌ॥ శ్రీ డి.సోమసుందర్
IJU కార్యదర్శి
గౌ॥ శ్రీ ఆలపాటి సురేష్‌కుమార్
IJU కార్యవర్గ సభ్యులు
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్
(APUWJ)

కృష్ణాజిల్లాలోనే మొట్టమొదటిసారిగా జరిగే అద్భుతమైన ఉత్సవం
శ్రీమతే రామానుజాయనమః
శ్రీమతే నారాయణాయ నమః
జగద్గురు శ్రీరామానుజాచార్య సంస్థాన్
శ్రీయతిరాజభవనం ఎదురుగా, బలరామునిపేట, మచిలీపట్నం
ది.25-03-2024 సోమవారం నుండి 27-03-2024 బుధవారం వరకు
దయా కుంభ్
వేదిక : శ్రీధామ్ ప్రాంగణం, చల్లరాస్తా వేణుగోపాల స్వామి గుడి ప్రక్క సందులో, మచిలీపట్నం
విశేష కార్యక్రమాలు
ది.25-03-2024 సోమవారం లక్ష్మీజయంతి
ఉదయం గం7-30ని॥లకు గోపూజ,
9-00 గం॥లకు లక్ష్మీనారాయణ యజ్ఞం
సాయంత్రం 4-00 గంటలకు వేయి మందితో
లక్ష్మీఅష్టోత్తర పారాయణ, లక్ష్మీకళ్యాణం
ది.26-03-2024 మంగళవారం
శ్రీమన్నారాయణుడి అవతారోత్సవం
ఉదయం 9-00గం॥లకు భూవరాహ యజ్ఞం
సాయంత్రం 4-00 గంటలకు పంచ గరుడ సేవ
లక్ష్మీనారాయణ పూజలు
ది.27-03-2024 బుధవారం
(జగద్గురు రామానుజాచార్యులు ప్రతిష్ఠ అయిన రోజు)
ఉదయం 9-00గం॥లకు సుదర్శన నారసింహ యజ్ఞం
ది.27-03-2024 బుధవారం సాయంత్రం 5-00 గంటలకు
నారసింహ, రామ, కృష్ణ, వేంకటేశ్వర కళ్యాణములు
యతిరాజ పట్టాభిషేకము
ప్రతి రోజు భక్తులకు తీర్థప్రసాద వితరణ
సా॥ గం.6-30ని.ల నుండి గం.7-30ని.ల వరకు
భగవద్భక్తులకు ఆహ్వానం
శ్రీమాన్ శ్రీకర్ రామానుజ స్వామి వారి పర్యవేక్షణలో...

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com